॥ ధ ను ర్మా సో త్స వ ము ॥ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ॥

॥ రచన : శ్రీమతి తెలికిచర్ల కందిడై సీతమ్మ గారు – 23.12.2021 ॥

॥ సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ॥

॥ గానం : శ్రీమతి జి. లావణ్య బృందం, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, తి.తి.దే. ॥

01. పల్లవి : నోము నందు ఆసక్తి కల్గు బాలా ।
ఆ మహాత్ముని ప్రేమ పాత్రమైన ।
లేమా నిదుర నుండి లెమ్మా శీఘ్రమున ॥

॥ నోము నందు ॥

02. చరణం : తెలతెల్ల వార తెరలబారి గోవుల్ ।
బాల తృణముల భక్షింప చాలా ।
హాళి గుంపులుగ అరుగు చుండె వేగ ॥

॥ నోము నందు ॥

03. చరణం : సకియలందరూ స్నానమాడ నేగ ।
ప్రాకటమున నీదు వాకిట నిలచి ।
కేక లిడితి నీవే సాకు చెప్పకరావే ॥

॥ నోము నందు ॥

04. చరణం : శౌర్యమొప్ప చాణూర ముష్టికుల ।
క్రూర కర్ముడౌ కేశిని దృంచినట్టి ।
శౌరి చెంత చేరి సేవింపవలె ॥

॥ నోము నందు ॥

05. చరణం : దేవదేవుడా దీన బాంధవుడు ।
భావమునను చాలా పరితాపమొంది ।
ఏ విధముననైనా ఏలి కటాక్షించు ॥

॥ నోము నందు ॥

- - -